

## మేషం

అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం
**ఆదాయం: 2 వ్యయం: 14**
**రాజపూజ్యం: 5 అవమానం: 7**

**చైత్రం:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా కొనసాగుతాయి. ఆర్థికంగా ఒడుదొడుకులు ఉంటాయి. చిన్న నాటి మిత్రులను కలుసుకుంటారు. బంధువులు, ఆత్మీయులతో పనులు నెరవేరుతాయి.

**వైశాఖం:** గ్రహస్థితి అనుకూలంగా ఉంటుంది. చేపట్టిన పనులు సకాలంలో పూర్తవుతాయి. ఆదాయం క్రమేపి పెరుగుతుంది. ఇంటా, బయటా సంతోషంగా ఉంటారు. భూ లావాదేవీలు అనుకూలిస్తాయి.

**జ్యేష్ఠం:** ఉద్యోగులకు మంచి సమయం. అధికారుల అండదండలు లభిస్తాయి. పదోన్నతి, స్థానచలనం పొందే అవకాశాలు ఉన్నాయి. ఆర్థికస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. నలుగురికి ఉపయోగపడే పనులు చేస్తారు.

**ఆషాఢం:** ఈ మాసంలో పరిస్థితులు మారుతాయి. ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి. ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తారు. అనవసరమైన ఆలోచనలతో ఇబ్బంది పడతారు. వివాదాలకు దూరంగా ఉండాలి.

**శ్రావణం:** శుభకార్యాలు వల్ల ఖర్చులు పెరుగుతాయి. ఆరోగ్య విషయమై శ్రద్ధ అవసరం. కొత్త పరిచయాలతో ఇబ్బందులు ఏర్పడతాయి. భూములు, వాహనముల మూలంగా ఖర్చులు పెరుగుతాయి.

**భాద్రపదం:** ఈ నెల మిశ్రమ ఫలితాలు ఉంటాయి. అవసరాలకు డబ్బు అందుతుంది. ప్రయాణాల వల్ల అలసట, ఇబ్బంది ఎదురవుతాయి. వృత్తి, వ్యాపారాలు నిలకడగా కొనసాగుతాయి.

**ఆశ్వయుజం:** ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతారు. వివాదాలకు దూరంగా ఉంటారు. అన్నదమ్ములు, బంధుమిత్రులతో చికాకులు తలెత్తుతాయి. ఖర్చుల నియంత్రణ అవసరం. తగాదాలకు దూరంగా ఉండటం మంచిది.

**కార్తికం:** గతంతో పోలిస్తే అనుకూల వాతావరణం ఉంటుంది. ఆరోగ్యం నిలకడగా ఉంటుంది. ఉత్సాహంతో పనులు చేస్తారు. రావలసిన సొమ్ము అందుతుంది. కుటుంబంతో సంతోషంగా ఉంటారు.

**మార్గశిరం:** ఈ నెలలో గ్రహస్థితి అనుకూలంగా ఉంటుంది. ఉద్యోగులకు మంచి సమయం. పై అధికారులతో స్నేహంగా మెలుగుతారు. ఆదాయం పెరుగుతుంది. కుటుంబ సహకారం లభిస్తుంది.

**పుష్యం:** ఈ నెలలో మిశ్రమంగా ఉంటుంది. ఆదాయం పెరుగుతుంది. అయితే, అనవసరమైన ఖర్చులు ముందుకు వస్తాయి. బంధుమిత్రులతో వైషమ్యాలు ఏర్పడతాయి. ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతారు.

**మాఘం:** వ్యాపారం లాభసాటిగా సాగుతుంది. సమయానికి డబ్బు చేతికి అందుతుంది. బంధుమిత్రుల సహకారం లభిస్తుంది. నెల చివరిలో అనవసరమైన ఖర్చులు ముందుకు వస్తాయి. ఉద్యోగులకు పై అధికారుల ఆదరణ తగ్గుతుంది.

**ఫాల్గుణం:** ఈ నెల అనుకూలం. ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. అన్నదమ్ములు, బంధుమిత్రులతో సఖ్యత ఏర్పడుతుంది. అనుకున్న పనులు నెరవేరుతాయి. మంచివారితో స్నేహం కుదురుతుంది.



## వృషభం

కృత్తిక 2,3,4, రోహిణి, మృగశిర 1,2 పాదాలు
**ఆదాయం: 11 వ్యయం: 5**
**రాజపూజ్యం: 1 అవమానం: 3**

**చైత్రం:** ఈ నెల మిశ్రమంగా ఉంటుంది. ఆశించిన స్థాయిలో రాబడి ఉండదు. ఉద్యోగ రీత్యా బదిలీలు ఉంటాయి. ఆరోగ్యం నిలకడగా ఉంటుంది. వాహనం మూలంగా పనులు నెరవేరుతాయి.

**వైశాఖం:** పనులలో శ్రమ పెరుగుతుంది. ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తారు. భూ, వాహన వ్యవహారాల్లో జాగ్రత్త అవసరం. ఆత్మీయులతో తగాదాలు ఏర్పడతాయి. అనవసర ఖర్చులు ముందుకు వస్తాయి.

**జ్యేష్ఠం:** ఈ నెల అనుకూలంగా ఉంటుంది. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. అనుకున్న పనులు సరైన సమయంలో నెరవేరుతాయి. విద్యార్థులు చదువులో రాణిస్తారు. ఆరోగ్యం నిలకడగా ఉంటుంది.

**ఆషాఢం:** ఈ మాసంలో మిశ్రమ ఫలితాలు ఉంటాయి. ఆదాయం నిలకడగా ఉంటుంది. వివాహాది శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. స్థిర చరాస్తుల మూలంగా రావలసిన డబ్బు చేతికి అందుతుంది.

**శ్రావణం:** తలపెట్టిన పనులు సకాలంలో పూర్తవుతాయి. సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకుంటారు. బంధువర్గం, స్నేహితుల సూచనలను పాటించి, సత్ఫలితాలను పొందుతారు.

**భాద్రపదం:** ఈ మాసంలో గ్రహస్థితి అనుకూలంగా ఉంటుంది. ప్రారంభించిన పనులు పూర్తవుతాయి. ప్రభుత్వ, రాజకీయ పనులు అనుకున్న సమయంలో పూర్తవుతాయి. కోర్టు కేసులలో అనుకూల ఫలితాలు ఉంటాయి.

**ఆశ్వయుజం:** తలపెట్టిన పనులు త్వరగా పూర్తవుతాయి. ఇంటా, బయటా అనుకూల వాతావరణం ఉంటుంది. సకాలంలో నిర్ణయాలను తీసుకుంటారు. నలుగురిలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి.

**కార్తికం:** ఈ నెలలో సంతృప్తికర ఫలితాలు ఉన్నాయి. స్థిర, చరాస్తుల మూలంగా ఆదాయం పెరుగుతుంది. కుటుంబంతో సంతోషంగా కాలం గడుపుతారు. మంచివారితో స్నేహం ఏర్పడుతుంది.

**మార్గశిరం:** శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాలు లాభదాయకంగా కొనసాగుతాయి. విద్యార్థులు చదువులో రాణిస్తారు. ఆరోగ్యంపై శ్రద్ధ నిలుపుతారు. దూర ప్రయాణాలు వాయిదా వేసుకోవడం మంచిది.

**పుష్యం:** ఈ మాసంలో గ్రహస్థితి సత్ఫలితాలనిస్తుంది. సంగీత, సాహిత్య, కళాకారులకు ఆదాయం పెరుగుతుంది. కొత్త అవకాశాలతో సంతృప్తిగా ఉంటారు. వృత్తి, వ్యాపారాలు సంతృప్తిగా కొనసాగుతాయి.

**మాఘం:** తలపెట్టిన పనులు సకాలంలో పూర్తవుతాయి. వృత్తి, వ్యాపారాలు లాభదాయకంగా కొనసాగుతాయి. సమస్యలు తీరుతాయి. రావలసిన డబ్బు చేతికి అందుతుంది.

**ఫాల్గుణం:** ఈ మాసంలో గ్రహస్థితి మిశ్రమ ఫలితాలనిస్తుంది. ప్రారంభించిన పనులలో శ్రమ ఎక్కువ అవుతుంది. కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ఉద్యోగ రీత్యా స్థల మార్పు ఉంటుంది.